RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 266 పేజీలు - 08 శుక్రవారం 21 ఆగస్టు 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం

**- హజరైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు**




**తొలి అక్షరం/మహాబలిపురం,ఆగస్టు 20:** హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం మహాబలిపురంలో జరిగింది. ఈ సమావేశంకు ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు

మిగతా2లో...

## సమస్యల పరిష్కారమే అసలైన
# సమాఖ్యవాదం

- దక్షిణాది అభివృద్ధి చెందితేనే.. దేశాభివృద్ధి పరుగులు
- కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు చేయూత
- పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/మహాబలిపురం,ఆగస్టు 20:** కేంద్ర,రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడంతో పాటు తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయడమే సహకార సమాఖ్యవాద స్ఫూర్తి అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భిన్నమైన ప్రయోజనాలు ఎదురైనప్పుడు కూడా న్యాయబద్ధమైన పరిష్కారాన్ని కనుగొనగలగడమే సమాఖ్య వ్యవస్థకు అసలైన పరీక్ష అని ఆయన పేర్కొన్నారు. మహాబలిపురంలో జరిగిన 31వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో ఆయన తెలంగాణ వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా ఆంధ్రప్రదేశ్

మిగతా2లో...



## తెలంగాణలో దోపిడీ పాలన సాగుతోంది

- నిషేధిత జాబితాకు పొంగులేటిదే బాధ్యత
- బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 20:** రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎవరు చెప్తే భూములను నిషేధిత జాబితాలో పెట్టారో మంత్రి పొంగులేటి చెప్పాలన్నారు. తెలంగాణలో ప్రజాపాలన లేదని.. దోపిడి పాలన ఉందని విమర్శించారు.

మిగతా2లో...

## రాజీవ్ జయంతి సందర్భంగా
# కాంగ్రెస్ నివాళి

**వీర్‌భూమి వద్ద నివాళి అర్పించిన సోనియా కుటుంబం**

**ఎక్స్ వేదికగా రాజీవ్‌ను స్మరించుకున్న ప్రధాని మోడీ**



2లో

## ఖేలో ఇండియా కార్యక్రమంలో పాల్గొనండి

**కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానం**

**డిసెంబర్ 11 నుంచి 22 వరకు ఖేలో ఇండియా కార్యక్రమం**

**కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయాను మంత్రి వాకిటి శ్రీహరి ఆహ్వానం**



2లో

## 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు
# పరిష్కారం..

**కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదు పరిష్కారమే లక్ష్యం**

**ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదు**

**అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 20:** 22ఏ నిషేధిత భూముల అంశంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించే దిశగా రెవెన్యూ శాఖ చర్యలను మరింత వేగవంతం చేసిందని కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి దరఖాస్తును కేవలం ఒక ఫిర్యాదుగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకోవాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి గారు స్పష్టం చేశారు. నిజమైన హక్కుదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. 22ఏ ఫిర్యాదులకు సంబంధించి ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు వస్తున్న కాల్స్,

మిగతా2లో...



## పాలిటెక్నిక్‌ల విలీనంపై
# అపోహలు తగవు

**నైపుణ్య శిక్షణ అందించాలన్నదే ప్రభుత్వ ఆలోచన**

**కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 20:** ఇటీవల స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్‌ల విలీనంపై నెలకొన్న అపోహలకు మంత్రి వివేక్ వెంకటస్వామి తెరదించారు. స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ కాలేజీల విలీనంపై కొందరు అపోహలు, తప్పుడు ప్రచారం చేస్తున్నారని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. పాలిటెక్నిక్‌లను మరింత అప్‌గ్రేడ్ చేసి, విద్యార్థులకు మెరుగైన నైపుణ్య శిక్షణ అందించాలనే ఉద్దేశంతోనే వాటిని స్కిల్ యూనివర్సిటీ

మిగతా2లో...

## అర్థరాత్రి బావిలోకి
# దూసుకెళ్లిన కారు

**ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి**



**తొలి అక్షరం/సిద్దిపేట,ఆగస్టు 20:** సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కారు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈవిషాదకర సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అప్పనపల్లి శివారులో అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. దుబ్బాక మండలంలోని బలవంతాపూర్ గ్రామానికి చెందిన దండుగుల రాజు (30), అతని భార్య భాగ్య (25), కుమారుడు నిహాన్ష్ (4), కుమార్తె శాన్విక (2)తో కలిసి సిద్దిపేట నుంచి తమ స్వగ్రామానికి కారులో వస్తుండగా బుధవారం అర్ధరాత్రి సమయంలో అదుపుతప్పి బావిలో పడిపోయారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జేసీబీ సహాయంతో బావిలో నుంచి కారును, నలుగురి మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందడంతో బలవంతాపూర్, అప్పనపల్లి గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## తెలంగాణలో 22ఎ సెక్షన్
# దుర్వినియోగం

**రాహుల్ గాంధీకి హరీష్ రావు లేఖ**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 20:** తెలంగాణలో 22ఎ నిషేధిత జాబితా భూముల సెక్షన్ దుర్వినియోగంపై రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో ఊఓఆం అనుమతులున్న వేలాది ప్రైవేటు ఆస్తులను 22ం జాబితాలో పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో 30 శాతం వసూళ్ల దందా సాగుతుంది. నిషేధిత జాబితా నుంచి ఆస్తులు తొలగించుకోవడానికి దళారులు 30? కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి.

మిగతా2లో...

# సుష్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం

**అందుకు తనను బాధ్యులు చేయడం తగదు క్రమశిక్షణ లేఖను ఉపసంహరించుకోవాలన్న కొండా సురేఖ**



2లో

# సమస్యల పరిష్కారమే అసలైన సమాఖ్యవాదం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీషన్, తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ఇతర కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహాబలిపురంలోని చారిత్రక కట్టడాలను ప్రస్తావించారు. బలమైన నిర్మాణానికి ప్రతి భాగం ఒకేలా ఉండాల్సిన అవసరం లేదని, ప్రతి భాగం తన వంతు భారాన్ని మోయాల్సి ఉంటుందని అన్నారు. భారత సమాఖ్య వ్యవస్థ కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని పేర్కొన్నారు. భిన్నమైన ప్రయోజనాలను న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, సమర్థవంతంగా సమన్వయం చేయగల సంస్థలు ఉండటమే నిజమైన సమాఖ్యవాదమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు, ప్రతిభ కోసం రాష్ట్రాల మధ్య పోటీ సహజమేనని ఆయన చెప్పుకొచ్చారు. నదులు, విద్యుత్ గ్రిడ్లు, కార్మికులు, వ్యాపారాలకు రాష్ట్ర సరిహద్దులు అడ్డంకులు కావని డిప్యూటీ సీఎం చెప్పారు.సమస్యలు రాష్ట్ర సరిహద్దులను ప్రభుత్వ ÷ళ్లె కంటే వేగంగా దాటుతాయి భట్టి చమత్కరించారు. ఈ పరస్పర ఆధారిత పరిస్థితుల నేపథ్యంలో దక్షిణ ప్రాంతీయ మండలి వంటి సంస్థల ప్రాధాన్యత మరింత పెరుగుతోందన్నారు. నిబంధనలు స్పష్టంగా ఉండడంతో పాటుగా అన్ని రాష్ట్రాలకు ఒకే నిబంధనలు వర్తించాలని తెలంగాణ కోరుకుంటోందని తెలిపారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ చాలా స్పష్టంగా ఉందని చెప్పారు. ఇప్పటికే ఏర్పాటైన చట్టపరమైన వ్యవస్థల ప్రకారం రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన వాటాను తెలంగాణ కచ్చితంగా కోరుకుంటోందని చెప్పారు. దిగువ రాష్ట్రాల హక్కులకు భంగం కలిగించే ఏకపక్ష చర్యలను అడ్డుకోవాలని, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే సూత్రాలను వర్తింపజేయాలని ఆయన చెప్పారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల కేటాయింపు అంశం ప్రస్తుతం కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్?ఎఎ పరిధిలో ఉందని ఆయన గుర్తు చేశారు. చట్టపరమైన పక్రియ ద్వారా త్వరగా సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఆయన చెప్పారు. మిగులు జలాలపై దిగువ రాష్ట్రంగా తెలంగాణకు ఉన్న హక్కులను దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ మండలి సమావేశంలో భట్టి విక్రమార్క మరోసారి స్పష్టంగా చెప్పారు. పాలమూరు?రంగారెడ్డి, నక్కలగండి ఎత్తిపోతల పథకాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించాలని చెప్పారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ చర్యలు కొనసాగుతున్నాయని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత?చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించే చర్యలు కూడా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. పాలమూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మిగిలిన పనులను పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్రం సహకరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 అమల్లోకి వచ్చి 12 ఏళ్లు గడిచినా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ఈ సమస్యలకు తుది పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. పరిష్కారం అంటే అంతులేని ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగించడం కాదని, ప్రతి కొన్ని సంవత్సరాలకు కొత్త అర్థాలు, వివరణలు ఇవ్వడం కూడా కాదని ఆయన వ్యాఖ్యానించారు. పెండింగ్ అంశాలు ఇకపై తుది నిర్ణయాలు, సమర్థవంతమైన అమలు దిశగా సాగాలని తెలంగాణ కోరుకుంటోందని అన్నారు. షెడ్యూల్ లోని ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల విభజనకు సంబంధించి 23 సంస్థలపై తెలంగాణ తన అభిప్రాయాలను ఇప్పటికే కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సమర్పించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం?2014కు సంబంధించి సమస్యల పరిష్కారానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపింది. సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలని కోరుకుంటున్నప్పటికీ, అది తప్పనిసరిగా చట్టపరమైన వ్యవస్థ పరిధిలోనే ఉండాలని స్పష్టంగా చెప్పారు. షెడ్యూల్?చీ సంస్థలకు సంబంధించిన ఆస్తుల విభజనను ఆంధ్రప్రదేశ్ కోరుతోందని, అయితే పునర్వ్యవస్థీకరణ చట్టంలో అందుకు స్పష్టమైన ఆధారం లేదని ఆయన చెప్పారు. సెక్షన్ 75 కింద సౌకర్యాల కొనసాగింపునకు సంబంధించిన అంశాలు మినహా ఎలాంటి ఆస్తుల విభజనకు చట్టపరమైన మద్దతు లేదని తెలిపారు. ఈ అంశం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పరిధిలో కూడా పెండింగ్‌లో ఉన్నందున, చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా న్యాయపరమైన పక్రియ ద్వారానే పరిష్కారం కనుగొనాలని కోరారు.

## 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం..

(మొదటి పేజీ తరువాయి)

వాటి పరిష్కారం, ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి, వచ్చిన కాల్స్‌కు ఎలాంటి సమాచారం అందిస్తున్నారు తదితర అంశాలపై బుధవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు సమీక్షించారు. నాలుగు జిల్లాల్లో 22ఏ అంశంపై ప్రస్తుత పరిస్థితి, దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 400 కాల్స్ వచ్చినట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసి వదిలేయకుండా, దరఖాస్తుదారుడి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత తహసీల్దార్, ఆర్డీవో, సబ్‌రిజిస్ట్రార్ తదితర అధికారులకు పంపించాలని ఆదేశించారు. ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు దాని పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ÷ూల్ సెంటర్ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు స్వీకరించిన అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుపై నిజానిజాలను నిర్ధారించి, దరఖాస్తుదారు పేర్కొన్న సమస్య వాస్తవమా? భూమి 22ఏ జాబితాలోకి ఎందుకు వచ్చింది? దరఖాస్తుదారుడికి అర్హత ఉందా? అనే అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. పరిశీలన అనంతరం స్పష్టమైన కారణాలతో నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యను చెప్పిన తర్వాత పరిష్కారం కోసం మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఇకపై కొత్తగా వచ్చే దరఖాస్తులు పెండింగ్‌లో పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. 2ఏ సమస్య పరిష్కారాన్ని ప్రత్యేక టాస్క్‌గా తీసుకుని అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన వ్యక్తి తన సమస్య పరిష్కారమ వుతుందనే నమ్మకంతో బయటకు వెళ్లాలి. వచ్చిన దరఖాస్తును మరో కార్యాలయానికి పంపించి చేతులు దులుపుకోకండి. చివరి వరకు పర్యవేక్షించండి. మీ పనితీరుతో ప్రజల అభిమానాన్ని చూరగొనండి‘ అని అధికారులకు సూచించారు. అధికారులు సొంత నిర్ణయాలతో ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని, ప్రభుత్వ ఆలోచనలు, విధానాలకు అనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

## తెలంగాణలో దోపిడీ పాలన సాగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

భూదందాలు చేస్తూ ప్రజల భూములను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో చేరిందన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా నడిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పడం సిగ్గు చేటని ఎంపీ అన్నారు. అధికారులను బాధ్యులుగా చేయడం కాదని.. దీనికి ఆదేశించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 22 ఏ జాబితాను బహిర్గతం చేయాలన్నారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 22 ం భూములపై సీబీఐ విచారణకు ఆదేశించాలని.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. భూములు నిషేధిత జాబితాలో పెట్టారని స్వయంగా మంత్రి కోమటిరెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేశారని అన్నారు. తెలంగాణలో భూముల పేరుమీద కుంభకోణాలు, సెటిల్మెంట్, దందాలు బయట పడుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో భూములు కాజేయాలని చూస్తే రేవంత్ రెడ్డి పీసీసీగా ఉండి పోరాటం చేశారని.. భూములు కాపాడుతామని చెప్పారని గుర్తుచేశారు. ధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రేవంత్ అన్నారని లక్ష్మణ్ తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో 22 లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో అంటే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలోకి నెట్టిందని విమర్శించారు. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మంత్రులు దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు.

## ఖేలో ఇండియా కార్యక్రమంలో పాల్గొనండి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 20:** తెలంగాణలో డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా కార్యక్రమంలో పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు / క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ వీసీ / ఎండీ సోనిబాలాదేవి న్యూఢిల్లీలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాను కలిసి కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. తెలంగాణలో క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు యువ క్రీడాకారులకు జాతీయ స్థాయిలో మెరుగైన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఖేలో ఇండియా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి తెలంగాణను దేశ క్రీడా పటంలో మరింత బలమైన రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఖ÷లో ఇండియా కార్యక్రమ నిర్వహణ కోసం తెలంగాణను ఎంపిక చేసినందుకుగాను మంత్రి వాకిటి శ్రీహరి కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణలో 22ఎ సెక్షన్ దుర్వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

22ంపై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ మంత్రి పొంగులేటిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. దీనిపై వెంటనే స్వతంత్ర విచారణకు రేవంత్ ప్రభుత్వం ఆదేశించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు అని లేఖలో పేర్కొన్నారు.

సుష్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం

## సుష్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 20:** తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. గురువారం టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఆమె లేఖ రాశారు. ఈ సందర్భంగా తన కుమార్తె చేసిన వ్యాఖ్యలపై ఆ లేఖలో మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తన కుమార్తె అయినంత మాత్రాన.. ఆమె వ్యక్తిగత అభిప్రాయాలకు మరొకరు రాజకీయంగా బాధ్యత వహించాలనడం సముచితం కాదని స్పష్టం చేశారు. సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేయడం సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణ గౌరవం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలు, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ అంశంలో తన ప్రమేయం లేదని గుర్తించాలని కమిటీకి ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో తనకు జారీ చేసిన నోటీసును ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా క్రమశిక్షణా కమిటీని మంత్రి కొండా సురేఖ కోరారు. వరంగల్ జిల్లా గీసుకొండలో బుధవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఆమె అభిమానులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె కుమార్తె సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుస్మిత మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి తాను బరిలో దిగుతానని ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం తనకు టికెట్ ఇవ్వకున్నా.. ఇండిపెండెంట్‌గా బరిలో దిగుతానని వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.సుస్మిత వ్యాఖ్యలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో సుస్మితా పటేల్ వ్యాఖ్యలపై పార్టీ అధిష్ఠానం సీరియస్ అయింది. పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్.. ఈ అంశంపై నివేదిక ఇవ్వాలని పీసీసీని కోరింది. అలాగే క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి కూడా స్పందించారు. దీనిపై మంత్రి కొండా సురేఖను వివరణ కోరతామని అన్నారు. ఈ నేపథ్యంలో గురువారం క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ లేఖ రాశారు.

## రాజీవ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 20:** భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు గురువారం ఘన నివాళులు అర్పించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. వారంతా రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూమిని సందర్శించి నివాళులు అర్పించారు. సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ షేర్ చేసింది.ఈ సందర్భంగా ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి ఎప్పటికీ స్మరించబడుతుందని కాంగ్రెస్ పేర్కొంది. అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శ్రేణులు నేడు మాజీ ప్రధాని జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మరోవైపు రాజీవ్ గాంధీకి ప్రధాని నరేంద్ర మోదీ కూడా నివాళులు అర్పించారు. సద్భావనా దివస్ సందర్భంగా ఆయనను మోదీ స్మరించుకున్నారు. 'భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు' అంటూ ఎక్స్ వేదికగా మోదీ పోస్టు చేశారు.

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేడు సద్భావనా దివస్ జరుపుకుంటారు. ఇందులో జాతీయ ఐక్యత, శాంతి, సామరస్యం, యు వతపై దృష్టి, లౌకికవాదం వంటి అంశాలు ఉన్నాయి. విభిన్న వర్గాల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, కుల, మత, జాతి భేదాలకు అతీతంగా సోదరభావాన్ని పెంపొందించడం.. ఆధునిక, సమ్మిళిత దేశ నిర్మాణానికి దోహదపడేలా భారతీయ యువతను ప్రేరేపించడం వంటివి రాజీవ్ గాంధీ దార్శనికతలో భాగం. అంతేకాకుండా, భిన్నత్వంలో ఏకత్వం అనే భారతదేశ సంప్రదాయా లు, విలువలను నిలబెట్టడానికి ఆయన కృషి చేశారు. కాగా, ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984వ సంవత్సరంలో భారతదేశానికి 40 ఏళ్ల వయసులో రాజీవ్ గాంధీ 6వ ప్రధానమంత్రి అయ్యారు.

## హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. సమావేశంలో ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి గురించి (సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని సీఎం సూచించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్‌తో అనుసంధానించడంతోపాటు దక్షిణాది రాష్ట్రాల యూనివర్సిటీలు, స్కిల్లింగ్ సంస్థలతో ఉమ్మడి కన్సార్టియం ఏర్పాటు చేయాలని స్పష్టం చేసారు. విపత్తుల సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునే మ్యూచువల్ ఎయిడ్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదించిన చేసారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్‌ధామ్ వరకు ఉమ్మడి ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కోరిన ముఖ్యమంత్రి దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 31 శాతం ఉందన్నారు. 2047 నాటికి దక్షిణాది ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని వెల్లడించారు.

వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలక ఆర్థిక శక్తిగా ఎదగాలనీ ప్రసంగంలో పేర్కొన్న సీఎం, విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థలు 12 ఏళ్లుగా ఇంకా విభజనకు నోచుకోలేదనీ వెల్లడించారు. కావేరి నదుల అనుసంధా నంతో 500 టీఎంసీలకు పైగా నీటిని మళ్లించే ప్రతిపాదన చేసిన సీఎం, గోదావరి, కావేరి అనుసంధానంతో తమిళనాడు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వ్యాఖ్యానించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు కలిసి నదీ జలాలపై సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. గంగా, కావేరి నదుల అనుసంధానానికి దీర్ఘకాలిక జాతీయ ప్రణాళిక అవసరం అన్న చంద్రబాబు, నదుల అనుసంధానంపై కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు ఇవ్వాలన్నా రు. సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని కొనియాడిన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధి గురించి ఎంతో విజన్ తో మాట్లాడారని పేర్కొన్నారు. విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారని ప్రశంసించారు కర్ణాటక సీఎం డీకే శివకుమార్.

## పాలిటెక్నిక్‌ల విలీనంపై అపోహలు తగవు

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలోకి తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. బ్లూ కాలర్ ఉద్యోగాల్లోనూ తెలంగాణ యువత ముందుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలిటెక్నిక్ కాలేజీల లెక్చరర్లు, సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులుగానే కొనసాగుతారని, వారి సర్వీసు భద్రతకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. డిప్యూటేషన్, బదిలీల విధానంలోనూ ఎలాంటి మార్పులు ఉండవని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసినప్పటికీ పాలిటెక్నిక్ ఫీజుల్లో ఎలాంటి మార్పు ఉండదని, విద్యార్థులు ఈసెట్ ద్వారా బీటెక్ రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ పొందే విధానం యథావిధిగా కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. అలాగే పాలిసెట్‌ను కూడా కొనసాగిస్తామని తెలిపారు.

పాలిటెక్నిక్ విద్యార్థు లు, లెక్చరర్లకు విలీనంతో మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. విద్యార్థులకు రూ.2 వేల స్టైఫండ్ అందించే అంశంపై కూడా కసరత్తు చేస్తున్నామని చెప్పారు. వరంగల్‌లో విద్యార్థి పట్ల అనుచితంగా ప్రవర్తించిన సీఐపై చర్యలు తీసుకుని బదిలీ చేశామని తెలిపారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలిటెక్నిక్ కాలేజీలను పట్టించుకోలేదని విమర్శించారు. విద్యార్థుల ఆందోళనల వెనుక రాజకీయ ప్రోద్బలం ఉందని ఆరోపించిన మంత్రి.. రాజకీయ పార్టీల తప్పుడు ప్రచారాన్ని విద్యార్థులు, ఉద్యోగులు నమ్మవద్దని సూచించారు. శక్తి శాఖ పేరును కార్మిక శాఖగా కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు వస్తున్నాయని, శాఖ పేరులో 'కార్మిక' పదం కూడా ఉండేలా మార్పులు చేసే ఆలోచన ఉందని వెల్లడించారు.

## భద్రాచలం ఐదు గ్రామాలు తెలంగాణలో కలపాలి: మంత్రి తుమ్మల

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 20:** రాష్ట్ర విభజన అనంతరం పెండింగ్‌లో ఉన్న తెలంగాణ ప్రయోజనాలకు సంబంధించిన కీలక అంశాలను కేంద్రం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ప్రయత్నించింది.

గురువారం మహాబలిపురంలో కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్‌షా అధ్యక్షతన జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాలుగు ప్రధాన అంశాలపై కేంద్రం, ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి లేఖల ద్వారా విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో తిరిగి విలీనం చేయాలని, పెద్దవాగు ప్రాజెక్టు శాశ్వత పునరుద్ధరణకు ఏపి వాటా నిధులు విడుదల చేయాలని, ఆయిల్‌పామ్ గెలలకు టన్నుకు రూ.25 వేల కనీస హామీ ధర నిర్ణయించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని, భద్రాచలం, ఏలూరు రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించేలా కేంద్రాన్ని కోరాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భద్రాచలం పరిసరాల్లోని యాటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీలను తెలంగాణలో తిరిగి విలీనం చేయాలని తుమ్మల కోరారు.

ఈ ఐదు పంచాయతీల పరిధిలో 19 రెవెన్యూ గ్రామాలు ఉండగా, వాటి మొత్తం భౌగోళిక విస్తీర్ణం 11,122.01 ఎకరాలు అన్నారు. 2024 జూలై 18న భారీ వర్షాలకు దెబ్బతిన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి వద్ద ఉన్న పెద్దవాగు ప్రాజెక్టును శాశ్వతంగా పునరుద్ధరించేందుకు రూ.92.20 కోట్లు అవసరమని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద మొత్తం 16 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా, మొత్తం ఆయకట్టులో 85.25 శాతం(13,640 ఎకరాలు) ఏపి పరిధిలోనే ఉందన్నారు.శాశ్వత పునరుద్ధరణ వ్యయాన్ని ఆయకట్టు నిష్పత్తి ప్రకారం రెండు రాష్ట్రాలు భరించాలని, ఏపీ తన వాటా నిధులను వెంటనే విడుదల చేయాలని చంద్రబాబును కోరారు. గత ఫిబ్రవరిలోనే విజ్ఞప్తి చేసినప్పటికీ నిర్ణయం పెండింగ్‌లో ఉందని, రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఆలస్యం చేయరాదని తెలిపారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: ఎస్సై భార్గవ్

**• యువత అప్రమత్తంగా ఉండాలి.. చెడు అలవాట్లపై పోలీసులకు సమాచారం ఇవ్వాలి**



**తొలి అక్షరం/చౌటుప్పల్: ఆగష్టు 20:** చౌటుప్పల్ పట్టణంలోని 12వ వార్డులో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై భార్గవ్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితాలతో పాటు కుటుంబాలు, సమాజం తీవ్రంగా నష్టపోతాయని ఆయన తెలిపారు. యువత తమ చుట్టుపక్కల ఎవరైనా చెడు అలవాట్లకు గురవుతున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సకాలంలో సమాచారం అందించడం ద్వారా బాధితులను చెడు అలవాట్ల నుంచి బయటపడేయడంతో పాటు వారి కుటుంబాలను కూడా కాపాడినవారమవుతామని ఎస్సై భార్గవ్ అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు, స్థానికులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్సై భార్గవ్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాక చిరంజీవి, యువకులు పాల్గొన్నారు.

# సేవ చేస్తున్న వారిపై చర్యలు అప్రజాస్వామికం: ఇ.ఎల్.వి. భాస్కర్

**ప్రజాసేవకు రాజకీయ రంగు పులమొద్దు.. యువత సేవా స్ఫూర్తిని అడ్డుకోవడం ఎవరి వల్లా సాధ్యం కాదు**

**తొలి అక్షరం/చౌటుప్పల్. ఆగష్టు 20:** చౌటుప్పల్: ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న సభ్యులపై రాజకీయ పార్టీల పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవడాన్ని ఫౌండేషన్ చైర్మన్ ఇ.ఎల్.వి. భాస్కర్ తీవ్రంగా ఖండించారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని కేవలం ప్రజా సంక్షేమం, సేవే లక్ష్యంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సమాజంలో కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం, పేదలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొంటున్న వారిపై రాజకీయ



కారణాలతో చర్యలు తీసుకోవడం అత్యంత విచారకరమని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. సేవా దృక్పథాన్ని ప్రోత్సహించాల్సిన సమయంలో సేవ చేస్తున్న వారిని అడ్డుకోవడం సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని విమర్శించారు. ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొంటున్నారని ఆయన స్పష్టం చేశారు. ఫౌండేషన్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి చెందినది కాదని, ఏ పార్టీకి వ్యతిరేకం కూడా కాదని, ప్రజా సేవే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాజకీయ వేధింపులు, పార్టీ నిర్ణయాలు లేదా ఎలాంటి ఒత్తిళ్లు ఎదురైనా సమాజ శ్రేయస్సు కోసం ఫౌండేషన్ బాటలో నడిచే సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భాస్కర్ స్పష్టం చేశారు. "యువతను అణచివేయాలని చూస్తే ఎంతటి వారైనా సహించేది లేదు. యువతలో సేవా స్ఫూర్తిని అడ్డుకోవడం ఎవరి వల్లా సాధ్యం కాదు. రానున్న రోజుల్లో యువతే ప్రజాస్వామ్య పద్ధతిలో సరైన సమాధానం చెబుతుంది" అని ఆయన అన్నారు. రాజకీయాలకు అతీతంగా తమ సేవా ప్రయాణాన్ని మరింత విస్తృతంగా, నిరంతరాయంగా కొనసాగిస్తామని ఇ.ఎల్.వి. భాస్కర్ తెలిపారు.

# రాజగోపాల్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

**- పేద ప్రజలకు ఇలాగే అండగా ఉంటూ మరిన్ని సేవలు చేయాలి: పబ్బు రాజు గౌడ్**



**తొలి అక్షరం/చౌటుప్పల్. ఆగష్టు 20:** మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు, శ్రీమతి లక్ష్మి గారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా మునుగోడు ఎన్నికల ఇన్‌చార్జ్, యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పబ్బు రాజు గౌడ్ దంపతులను శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డిలక్ష్మి దంపతులు ఆయురారోగ్యాలతో, ఆనందంగా, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు కలిసి జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. మునుగోడు నియోజకవర్గ పేద ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రజాసేవలో ఇలాగే నిరంతరం ముందుకు సాగాలని కోరుకున్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజగోపాల్ రెడ్డి గారు చేస్తున్న కృషి మరింత విజయవంతం కావాలని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో పేద ప్రజలకు అండగా నిలవాలని పబ్బు రాజు గౌడ్ ఆకాంక్షించారు.

# అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్‌కు ప్రాతినిధ్యం ఇవ్వాలి

**- రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు**

**- జర్నలిస్టుల హక్కులకు మరోసారి న్యాయస్థానం అండ**

**- ఇది మా టీడబ్ల్యూజేఎఫ్ సభ్యుల విజయం**

**- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి,ఆగస్టు 20:** రాష్ట్రంలోని అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)ల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)కు ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటు విషయంలో జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని హైకోర్టు స్పష్టం చేసింది. అన్ని అర్హులున్న టీడబ్ల్యూజేఎఫ్ కు అక్రెడిటేషన్ కమిటీల్లో ప్రాతినిధ్యం ఇవ్వకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేసే సమయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం ఇవ్వకుండా వ్యవహరించడాన్ని సవాల్ చేస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు దాఖలైన రిట్ పిటిషన్‌పై గత ఆరు నెలలుగా పలుమార్లు విచారణ జరిగింది. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ కార్యాలయ న్యాయవాదులు, పిటిషనర్ తరపున న్యాయవాదులు తమ వాదనలు కోర్టు ముందు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు, ప్రభుత్వ ఉత్తర్వులు, మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటు విధానం, జర్నలిస్టు సంఘాల ప్రాతినిధ్యానికి సంబంధించిన నిబంధనలను పరిశీలించిన అనంతరం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ మొహినుద్దీన్‌ల ధర్మాసనం సోమవారం తీర్పును వెలువరించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్‌కు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ తీర్పుతో రాష్ట్రంలోని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌కు అధికారిక ప్రాతినిధ్యం లభించే మార్గం సుగమమైంది. జర్నలిస్టు సంఘాల మధ్య సమాన అవకాశాలు, పారదర్శకత, న్యాయబద్ధమైన ప్రాతినిధ్యానికి ఈ తీర్పు దోహదపడుతుందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. హైకోర్టు తీర్పును తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించింది. జర్నలిస్టుల హక్కులు, గౌరవం, సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలన్న తమ పోరాటానికి ఇది న్యాయపరమైన విజయమని పేర్కొంది. ఈ తీర్పును వెంటనే అమలు చేసి, అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సంఘం నాయకులు కోరారు. ఈ తీర్పు భవిష్యత్తులో మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటులో అన్ని గుర్తింపు పొందిన జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాధాన్యం కల్పించేలా మార్గదర్శకంగా నిలుస్తుందని జర్నలిస్టు వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. న్యాయం, ధర్మం తమవైపు ఉందని, హైకోర్టు ఇచ్చిన తీర్పు తమ సంఘం సభ్యుల విజయం అని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పేర్కొన్నారు.

# నూతన మార్కెట్ యార్డుకు 10 ఎకరాల స్థలం కేటాయించాలి

**- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది**



**తొలి అక్షరం/చౌటుప్పల్, ఆగస్టు 20:** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో సమీకృత ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం నేపథ్యంలో, నూతన మార్కెట్ యార్డు నిర్మాణానికి కనీసం 10 ఎకరాల అనువైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. గురువారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గారి అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సాధారణ సమావేశంలో ఈ తీర్మానాన్ని ఆమోదించారు. రైతులు తాము పండించిన పంటలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్‌లో విక్రయించుకునేలా, అన్ని సౌకర్యాలతో నూతన మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, PACS చైర్మన్ రముమారెడ్డి వెలిమినేడు, జిల్లా మార్కెటింగ్ అధికారి సాంగమోని, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయ వెంకటేష్, కందుకూరి శంకర్ నాయక్, ఢిల్లీ చంద్రకళ, ముమ్మడి గోపి ఖాన్, చిమ్మల వెంకట్ రెడ్డి, పబ్బు శ్రీకాంత్ గౌడ్, మద్ది రాజు రెడ్డి, సూర్య వెంకటేష్ గౌడ్, దాచేపల్లి విజయ్ కుమార్, గజ్జల కృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ కార్యదర్శి వి. వెంకటర్ రెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు 18 సం.రాలకు ఓటు హక్కు కల్పించి భవిష్యత్తుకు బాటలు వేసిన మహానేత

**ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం**

**దేశ ప్రగతికి,సాంకేతిక అభివృద్ధికి ఆయన అందించిన కృషి మరువలేనిది**

**యువతకు మార్గదర్శిగా,దేశ అభివృద్ధికి దారిచూపిన దూరదృష్టి కలిగిన నాయకుడు**

**రాజీవ్ గాంధీ ఆశయాలు,సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం...**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యేలు నాయిని,నాగరాజు,ఎంఎల్సీ సారయ్య,జిల్లా అధ్యక్షులు ఇనుగాల,అయూబ్ లు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆధునిక భారత నిర్మాణానికి,దేశ ప్రగతికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం అని,యువతకు మార్గదర్శిగా,దేశ అభివృద్ధికి దారిచూపిన మహానేతగా ఆయన ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకులని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ కొనియాడారు. రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా ఎం జీ ఎం కూడలి లోని ఆయన విగ్రహనికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు,ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,మేర కార్పొరేషన్ చైర్మన్ సంఘ్ వెంకట్రాజం,హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామిరెడ్డి,మాజీ మేయర్ గుండు సుధారాణి, పుల్ల పద్మావతి భాస్కర్,గుండెటీ నరేంద్ర కుమార్ లతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించి దేశానికి ఆయన సేవలను





స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అయూబ్ మాట్లాడుతూదేశ సమగ్ర అభివృద్ధి,ఆధునిక సాంకేతికత,యువతకు అవకాశాల కల్పన కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలనే దూరదృష్టితో ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ భారత ప్రగతికి [illegible] నిలిచాయన్నారు. యువతకు మార్గదర్శిగా,18 సం. రాలకు ఓటు హక్కు కలిగి వారి భవిష్యత్తుకు బాటలు వేసిన మహానేత రాజీవ్ గాంధీ అని,యువతను దేశ భవిష్యత్తుగా భావించి వారికి విద్య,సాంకేతిక పరిజ్ఞానం, ఉపాధి అవకా శాలు అందించేందుకు రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ప్రజలకు పాలనలో భాగస్వామ్యం కల్పించాలనే ఆయన ఆలోచన ఎంతో గొప్పదని,దేశం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానేత రాజీవ్ గాంధీ అని ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు ఆయన చూపిన మార్గంలో నడుస్తూ దేశ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,రాష్ట్ర,జిల్లా,మండల,డివిజన్,టౌన్,గ్రామ స్థాయి అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 20:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లో భారతరత్న,భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82 జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో బిరవోలు ఉపేందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి రామచంద్రయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు చెనగొని రాజశేఖర్ గౌడ్,ప్రమోద్, నర్సింగ్ మహేష్, పందిరి సతీష్, వంటెపాక నక్షత్, నల్లగొండ మహేష్,చేరుపల్లి సైదులు, చనగొని నాగరాజు,జావీద్ పాషా,హరీష్,మట్టి గిరి,ప్రభు,నవీన్, సైదులు, రాము,జానీ పాషా, శ్రవణ్, నగేష్, వంటెపాక యాదగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీతో, పారదర్శకంగా పూర్తి చేయాలి

**ఎస్ఐఆర్ లో భాగంగా నోటీసుల జారీ, ధ్రువపత్రాల పరిశీలన వరకు**

**పక్కాగా చర్యలు చేపట్టాలి**

**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో**

**ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల**

**ధృవపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలి**

**వి.వెంకటాయపాలెం గ్రామంలో ఎస్ఐఆర్ లో**

**భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్ల**

**నోటీసులు జారీ, దృవీకరణ ప్రతాలు పరిశీలన**

**ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి,ఆగస్టు- 20:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, తదుపరి ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.గురువారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్‌లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్ల పరిష్కార ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. నోటీసుల జారీకి సంబంధించిన రికార్డులను, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న ధృవపత్రాలను పరిశీలించి, ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్‌లో ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్ల గుర్తింపు, ఓటరు వివరాల్లో వ్యత్యాసాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం నో మ్యాపింగ్, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని సూచించారు.నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువు సమయంలో హాజరై తమ పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధృవపత్రాలను నిబంధనల మేరకు పరిగణనలోకి తీసుకుని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని స్పష్టం చేశారు.సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించడంతో పాటు, అక్టోబర్ 15 వరకు నోటీసులు జారీ చేసి,



నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామాల పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, నిర్ణీత గడువులో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ అన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు అవసరమైన ధృవపత్రాలతో నిర్ణీత తేదీ, సమయంలో హాజరయ్యేలా బీఎల్ఓలు, సంబంధిత అధికారులు ముందస్తుగా సమాచారం అందించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు.గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ధ్రువపత్రాల స్వీకరణకు తేదీ, సమయాలను ముందుగానే ఖరారు చేసి, ఓటర్లకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్‌లో గుర్తించిన అనామలీస్ కేసులు, మ్యాపింగ్ కాని కేసులకు సంబంధించి బీఎల్ఓల ద్వారా నోటీసు ప్రతిని తప్పనిసరిగా అందజేయాలని చెప్పారు. నోటీసు అందుకున్న ఓటరు నుంచి స్వీకరణ ధ్రువీకరణ తీసుకుని, సంబంధిత రికార్డుల్లో భద్రపరచాలని ఆదేశించారు.నోటీసుల జారీ, ధ్రువపత్రాల స్వీకరణ, పరిశీలన, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం తదితర ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. ఎస్ఐఆర్2026 ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సహాయాన్ని అందిస్తూ, ప్రతి కేసును నిబంధనల ప్రకారం పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారి, వి.వెంకటాయపాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ, బీఎల్ఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎం. బాబురావు

**సామాన్య స్థాయి నుంచి అంచెలంచెలుగా పదవులు.. సేవా కార్యక్రమాలతో గుర్తింపు**

**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి,ఆగస్టు- 20:** తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ సంస్థ (HRCCI) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ ఎం. బాబురావు నియమితులయ్యారు. సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సింగమాల వెంకట రమణయ్య నియామక ఉత్తర్వులు జారీ చేసి, ఆర్డర్ కాపీని బాబురావుకు అందజేశారు. గతంలో సంస్థ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన నేపథ్యంలో ఆయనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ సామాన్య స్థాయి నుంచి అంచెలంచెలుగా పలు బాధ్యతలు చేపట్టే అవకాశం లభించడం సంతోషంగా








ఉందన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామంలో నిరుపేద రైతు కూలీ కుటుంబంలో జన్మించి, తల్లిదండ్రులు చిన్న పెద్దలు, పిచ్చమ్మ దంపతుల ప్రోత్సాహంతో కష్టపడి ఈ స్థాయికి చేరుకున్నానన్నారు.గతంలో అనేక సేవా, స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ అనాథలు, నిరుపేద విద్యార్థులు, వృద్ధులు, మానసిక వికలాంగులు,దివ్యాంగులకు తన వంతు సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. 24 సంవత్సరాలుగా సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తూ పలు జాతీయ అవార్డులు, డాక్టరేట్ అందుకునే అవకాశం లభించిందన్నారు.రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, సంస్థకు మరింత పేరు తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. ఈ పదవిని అలంకరణగా కాకుండా బాధ్యతగా భావించి బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదలకు అండగా నిలుస్తానని చెప్పారు. తనకు అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు సింగమాల వెంకట రమణయ్య, రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కిషోర్ కుమార్, రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/చౌటుప్పల్: ఆగష్టు 20:** భారతరత్న, మాజీ ప్రధాని, ఆధునిక భారతదేశ సాంకేతిక ప్రగతికి మార్గదర్శకుడు స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. దేశానికి రాజీవ్ గాంధీ అందించిన సేవలను కొనియాడారు. భారతదేశంలో కంప్యూటర్ టెక్నాలజీకి ప్రాధాన్యత కల్పించి సాంకేతిక విప్లవానికి నాంది పలికారని, యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడంతో పాటు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదేనని పేర్కొన్నారు. దేశ సమానత్వం, అభివృద్ధి కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల & మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య, కోఆప్షన్ సభ్యులు బాబా షరీఫ్, పస్తం గంగారాం, దేవాలయ చైర్మన్ బొబ్బిల్లా మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఢిల్లీ చంద్రకళ, పబ్బు శ్రీకాంత్, బోయ వెంకట్, చిమ్ముల వెంకట్ రెడ్డి, శంకర్ నాయక్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్క శ్రీనాథ్, బత్తుల శ్రీహరి, షాది ఖానా చైర్మన్ ఎం.డి. కరీం, ఆవుల యేసు, లచ్చునాయక్, బండమీద వెంకటేశం, తోరుపూనూరి శ్రీకాంత్, కడగంచి జనార్ధన్, పాశం కృష్ణ, కొండె నరసింహ, ఉదరీ రమేష్, నరసింహ చారి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి కళాశాలలో ఘనంగా బోనాల మహోత్సవం

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. ఆకట్టుకున్న పోతరాజు ఆటపాటలు**

**తొలి అక్షరం/చౌటుప్పల్: ఆగష్టు 20:** శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో బోనాల మహోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో అమ్మవారి దేవాలయాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళాశాల ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించి విద్యార్థులు, అధ్యాపకులు పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. పోతరాజు ఆటపాటలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బోనాల పండుగ ప్రకృతిని, శక్తిని పూజించే గొప్ప సాంప్రదాయమని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలను మరిచిపోకుండా



కాపాడుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూశ్రీ గాయత్రి కళాశాల విద్యార్థులను కేవలం పుస్తకాల చదువులకే పరిమితం చేయకుండా, వారిలో నైతిక విలువలు, సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే బోనాల మహోత్సవాన్ని నిర్వహించామని, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.కళాశాల చైర్మన్ శ్రీ బండారు మయూరి రెడ్డి మాట్లాడుతూ..



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ లో బోనాల పండుగకు ప్రత్యేకమైన విశిష్టత ఉందని, అలాంటి గొప్ప పండుగను తమ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ఘనంగా నిర్వహించుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమంగా పనితీరుకు మచ్చ శివకుమార్,డేవిడ్ రాజ్ లకు ప్రశంసా పత్రంతో,క్యాష్ రివార్డు




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య చేతుల మీదుగా హన్మకొండ ఎస్ హెచ్ ఒ మచ్చ శివకుమార్,సి సి ఆర్ బి ఎసిపి డేవిడ్ రాజ్ లు ప్రశంసా పత్రంతో,క్యాష్ రివార్డు అందుకున్నారు.గత జూన్ నెలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో విస్తృతంగా ఆంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించారు.ముఖ్యంగా విద్యార్థులు,యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించడం,డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించడం,డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం వంటి అంశాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా పలువురు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఆయా అధికారుల పనితీరు,కార్యక్రమాల నిర్వహణలో చూపిన చొరవ,ప్రజలు,విద్యార్థులను భాగస్వామ్యం చేయడంలో చేసిన కృషిని పరిగణనలోకి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమంగా పనిచేసిన టాప్-10 పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఒ లను ఎంపిక చేయడం జరిగింది.ఈ టాప్-10 ఎస్ హెచ్ ఒ ల జాబితాలో హన్మకొండ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఒ మచ్చ శివకుమార్ కూడా ఎంపికయ్యారు.హన్మకొండ పరిధిలో విద్యార్థులు, యువత,ప్రజల్లో డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు వివిధ ప్రాంతాల్లో,విద్యాసంస్థల్లో,ప్రజలకు చేరువగా అనేక ఆంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాలను నిర్వహించడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపిన సందర్భంగా హైదరాబాద్‌లోని కమాండెంట్ కంట్రోల్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య చేతుల మీదుగా హన్మకొండ ఎస్ హెచ్ ఒ మచ్చ శివకుమార్, సి సి ఆర్ బి ఎసిపి డేవిడ్ రాజ్ లకు ప్రశంసా పత్రంతో పాటు క్యాష్ రివార్డును అందజేయడం జరిగింది.డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా హన్మకొండ పోలీస్ స్టేషన్ చేసిన కృషికి ఈ గుర్తింపు ఒక ప్రత్యేక అభినందనగా నిలిచింది.భవిష్యత్తులో కూడా యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు,ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించేందుకు ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుంది.

# ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులకు అధిక లాభాలు

**అంకిరెడ్డిగూడెంలో రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ అధికారులు**

**తొలి అక్షరం/చౌటుప్పల్, ఆగస్టు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ సమీక్షలో, ఏఈఓ వీణ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించి రైతులతో పంటల సాగుపై చర్చించారు.ఈ సందర్భంగా ఏఈఓ వీణ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల కారణంగా వరి పంటకు తగిన సమయంలో వర్షాలు అందకపోతే దిగుబడులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. కంది, పెసర, మినుము,




బొబ్బర్లు, శనగలు, ఉలవలు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో పంటలు పండించడంతో పాటు సత్వరంగా లాభాలు పొందవచ్చని వివరించారు.సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి రైతు తన భూమిని ఖాళీగా ఉంచకుండా తప్పనిసరిగా ఏదో ఒక పంట సాగు చేయాలని సూచించారు. భూములను సాగులో ఉంచడం ద్వారా రైతులు వ్యవసాయ రంగంలో ఆదాయం పొందడంతో పాటు ప్రభుత్వం అందించే వివిధ పథకాల ప్రయోజనాలను పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాకులారం మల్లారెడ్డి, దొడ్ల సెట్టయ్య, పర్నిరామచంద్ర రెడ్డి, ఇటికాల నర్సిరెడ్డి, భీమగోని బాలరాజ్, మోడెపు నరసింహ, పెంటయ్య, జంగయ్య, ముద్దం సెట్టయ్య, వెంకటేశం, శ్రీను, ముత్యాలు, సుర్వి లచ్చయ్య, రాములు, దాసు, గంగిరెడ్డి అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ఇమ్మడి ఏసుదాస్, ఇరగదిండ్ల ఈద్దయ్య, కే. యాదిరెడ్డి, కే. జంగారెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

# కాజీపేటలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

### ఎస్ సి ఆర్ జీఎంను కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** కాజీపేట కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య కోరారు.ఈ మేరకు సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే కార్యాలయంలో జనరల్ మేనేజర్‌ను స్వయంగా కలిసి వినతిపత్రం అందజేశారు.కాజీపేట డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను,ఈ ప్రాంతానికి ఉన్న రైల్వే ప్రాధాన్యతను జీఎంకు వివరించారు.కాజీపేట జంక్షన్ దక్షిణ మధ్య రైల్వేలో అత్యంత కీలకమైన జంక్షన్‌గా ఉన్నప్పటికీ,దానికి తగిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.కాజీపేట కేంద్రంగా ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉందని,రైల్వే ఉద్యోగులు,ప్రయాణికులు, రైల్వే వినియోగదారులు కూడా ఈ డిమాండ్‌ను కోరుతున్నారని తెలిపారు.ఇటీవల రైల్వే జోన్లు,డివిజన్ల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల నేపథ్యంలో కాజీపేట డివిజన్ అంశాన్ని కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.కొత్త రైల్వే జోన్,డివిజన్ల ఏర్పాటు జరుగుతున్న సమయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కాజీపేటను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేస్తే పరిపాలనా సామర్థ్యం పెరగడంతో పాటు రైల్వే కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని వివరించారు.రైల్వే ఆదాయంలో కాజీపేట ప్రాంతానికి కీలకమైన వాటా ఉందని ఎంపీ తెలిపారు.బల్లార్షాకాజీపేట,కాజీపేటవిజయవాడ,కాజీపేటకరీంనగర్,డోర్నకల్‌మణుగూరు తదితర రైల్వే మార్గాలు సరుకు రవాణాకు ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయని చెప్పారు. బొగ్గు,సిమెంట్,బియ్యం, మిర్చి,గ్రానైట్, ఎరువులు తదితర సరుకుల రవాణాకు ఈ ప్రాంతంలో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.ప్రస్తుతం సికింద్రాబాద్ డివిజన్‌పై రైల్వే ట్రాఫిక్‌తో పాటు పరిపాలనా భారం కూడా పెరుగుతోందని,ఈ నేపథ్యంలో కాజీపేటను కేంద్రంగా కొత్త డివిజన్ ఏర్పాటు చేస్తే పనిభారం సమతుల్యం అవడంతో పాటు ఈ ప్రాంత రైల్వే అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభిస్తుందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు.

కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు వరంగల్ ప్రాంత ప్రజల చిరకాల డిమాండ్ అని,దీనిపై రైల్వే శాఖ సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఎంపీ జీఎంను కోరారు.కాజీపేట డివిజన్ ఏర్పాటుకు సంబంధించి అవసరమైన ప్రతిపాదనలను పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.కాజీపేట డివిజన్ ఏర్పాటుతో వరంగల్‌కాజీపేట ప్రాంతంలో రైల్వే మౌలిక వసతులు,ప్రయాణికుల సౌకర్యాలు,సరుకు రవాణా మరింత అభివృద్ధి చెందడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి కూడా ఊతం లభిస్తుందని ఎంపీ పేర్కొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం: నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 20:** నకిరేకల్ పట్టణం కేంద్రంలో ఉన్న ఉద్దీపన వి వి ఎం హై స్కూల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట లయన్స్ నెంబర్ మద్రి గోపాల్ రెడ్డి ఉద్దీపన వి.వి. ఎం హైస్కూలుకు ఒక డిజిటల్ బోర్డును డొనేట్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రామన్నపేట అధ్యక్షులు లయన్ డాక్టర్ భాస్కరరావు. పనకంటి కోశా ధికారి లయన్ నరేందర్ రెడ్డి. గండ్ల రీజియన్ చైర్ పర్సన్ లయన్ సంజీవరెడ్డి. సిరిగిరెడ్డి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశశీ లైన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటినల్ క్లబ్ నవ్యా క్లబ్ అధ్యక్షుడు కార్యదర్శులు కోశాధికారులు లయన్స్ మిత్రులు పాల్గొనడం జరిగింది . నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఉద్దీపన స్కూలుకు డిజిటల్ బోర్డును ప్రధానం చేయడం చాలా సంతోషంగా ఉందని లైన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట లయన్ సభ్యులు తెలిపినారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు లైన్స్ క్లబ్లో ఎన్నో విధాలుగా ఎన్నో రకాలుగా విద్యార్థిని విద్యార్థులకు చాలా సహకారాలు అందజేస్తున్నారని చెప్పడం జరిగింది. లయన్స్ క్లబ్ సేవలు చాలా అభినందనీయమని తెలిపినారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడం ఉద్యమకారులను అవమానపరచడమే..

### - ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 20;** వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం ఉద్యమకారులను ఎంతగానో బాధించింది మలిదశ ఉద్యమకారుడు సుదర్శన్ రెడ్డి ఉద్యమ నాయకుడు కేసీఆర్ పిలుపుమేరకు ఎన్నో ఉద్యమాలలో పాల్గొని అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు తెలంగాణ పోరాటంలో ఆర్థికంగా నష్టపోయి శారీరకంగా మానసికంగా ఎన్నో అవమానాలకు ఓర్చుకొని లాఠీ దెబ్బలకు భాష వాయువులకు రబ్బర్ బుల్లెట్లకు తట్టుకొని ఉద్యమంలో తన కుడి కంటిని కోల్పోయి ఎడమ కాలు కి గాయాలైనప్పటికీ కేసులకు భయపడకుండా మొక్కవోని ధైర్యంతో ప్రాణ త్యాగానికైనా సిద్ధపడి రాష్ట్రాన్ని సాధించడంలో ఆయన త్యాగం మరవరానిదని ఉద్యమంలో చూపిన ధైర్యసాహసాలు ఎందరో ఉద్యమకారులకు ఆదర్శంగా నిలిచాడు అతని మరణం ఉద్యమకారులకు తీరని లోటని ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్న సమయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని కూల్చడం బాధాకరమని పార్టీలకు అతీతంగా సేవలను గుర్తించాలని ఈ ప్రభుత్వం ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అధికారికంగా ఏర్పాటు చేయాలని నర్సంపేట లోని మెడికల్ కళాశాలకు సుదర్శన్ రెడ్డి పేరును నామకరణం చేయాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి ఉద్యమకారులు అండగా ఉంటారని ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు

# పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

### సీపీఎం పాదయాత్రను జయప్రదం చేయాలి

### జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 20:** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సాగునీటి, తాగునీటి ప్రాజెక్టులకు తక్షణమే నిధులు కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో ఈ నెల 29, 30, 31 తేదీల్లో భువనగిరి నుంచి హైదరాబాద్ ఇందిరాపార్క్ వరకు నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్ పిలుపునిచ్చారు.పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను రామన్నపేటలో సీపీఎం నాయకులతో కలిసి ఆవిష్కరించి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.డి. జహంగీర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి దశాబ్దం పూర్తవుతున్నప్పటికీ జిల్లాలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా ఆశించిన స్థాయిలో పురోగతి సాధించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.జిల్లాకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, లక్షలాది మంది చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు.సాగునీటి వనరులు అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరో గత్యంతరం లేక మూసీ నది కలుషిత నీటిని పంటలకు వినియోగిస్తూ భూములు, పంటలు కలుషితం కావడంతో పాటు ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు ప్రజల గోడు పట్టించుకోకుండా తమ చేతగానితనాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. జిల్లాకు సాగునీరు, తాగునీటి అవసరాలను తీర్చడంలో కీలకమైన బస్వాపూర్, గంధమల్ల, చర్లగూడెం తదితర ప్రాజెక్టులకు అవసరమైన నిధులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.రామన్నపేట ప్రాంతానికి ఎంతో కీలకమైన ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువల పనులు ఏళ్లు గడుస్తున్నా నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా రామన్నపేట మండలానికి మూసీ నీటికి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలను అందించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎంతో పురాతనమైన ఆసిఫ్‌నగర్ కాలువను పునరుద్ధరించాలని, అర్థాంతరంగా నిలిచిపోయిన కాలువల పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులకు తక్షణమే నిధులు విడుదల చేసి, కాలపరిమితితో పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రకు రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు ఇవ్వాలని, 29, 30, 31 తేదీల్లో భువనగిరి నుంచి ఇందిరాపార్క్ వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని ఎం.డి. జహంగీర్ కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి నగేష్,మండల కమిటి సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, తొలుపునూరి శ్రీనివాస్, అవనగంటి నగేష్, నీల అయిలయ్య,పల్లె సత్యం, దండిగ నర్సింహా, బావండ్లపల్లి సత్యం,శానగొండ వెంకటేశ్వర్లు,వళ్లమల్ల రమేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలేపల్లి స్వామి మృతి చాలా బాధాకరం



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 20:** రామన్నపేట మండలంఇంద్రపాలనగరం గ్రామ ఉపసర్పంచ్ నల్ల జయసుధ తండ్రి పోలేపల్లి స్వామి గుండెపోటు అకాల మరణం చెందడం తో వారి కుటుంబసభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన తెలంగాణా రాష్ట్ర సర్పంచుల ఫోరం జాక్ కార్యదర్శి సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ఈ కార్యక్రమంలోవార్డ్ సభ్యులు వరికుప్పల స్వామి, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్, ఈర్లపల్లి మల్లయ్య, పాలసంఘము చైర్మన్ కంబాలపల్లి శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ గర్ధాస్ వెంకటేష్,నక్క వెంకటేష్, కొమ్మగోని సంజీవ,కాటేపల్లి మహేష్,మేకల నరేందర్, బొల్ల మత్స్యగిరి, గోగికార్ రాజ్ కుమార్, గర్ధాస్ సాయి, గర్ధాస్ శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు

# హన్మకొండలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### డీసీసీ భవన్,ఎంజీఎం సెంటర్‌లలో నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

### ఆధునిక భారత సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ ఆద్యుడు

### హన్మకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** భారతదేశ మాజీ ప్రధానమంత్రి,భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో హన్మకొండలోని డీసీసీ కార్యాలయం,ఎంజీఎం సెంటర్ లలో ఈ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా డీసీసీ భవన్‌లో ఆయన చిత్రపటానికి,ఎంజీఎం సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయ్యూబ్,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు,టీపీసీసి మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,మాజీ మేయర్ గుండు సుధారాణి,మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి,వరంగల్ మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక, ఐవైసి జాతీయ కార్యదర్శి సాగరిక రావు,చైర్మన్లు అజీజ్ ఖాన్,టీపీసీసి జనరల్ సెక్రెటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,అనుబంధ సంఘాల చైర్మన్లు తదితరులు కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. 21వ శతాబ్దపు ఆధునిక భారతదేశ నిర్మాణానికి,దేశంలో నేడు మనం చూస్తున్న ఐటీ,టెలికాం,కంప్యూటర్ విప్లవానికి రాజీవ్ గాంధీ బీజం వేశారని కొనియాడారు రాజీవ్ గాంధీ జన్మదినాన్ని దేశవ్యాప్తంగా మనం 'సద్భావనా దివస్' ి ా జరుపుకుంటున్నామని,దేశంలో శాంతి, ఐక్యత, మతసామరస్యాన్ని పెంపొందించడమే ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.రాజీవ్ గాంధీ కేవలం ఒక ప్రధానమంత్రి మాత్రమే కాదని,21వ శతాబ్దపు ఆధునిక భారతదేశానికి ఆయన ఆద్యుడని,కేవలం 40 ఏళ్ల చిన్న వయస్సులోనే దేశ ప్రధానమంత్రి బాధ్యతలు స్వీకరించి,భారతదేశాన్ని ఆధునిక అగ్రరాజ్యాల సరసన నిలబెట్టేందుకు రాత్రింబవళ్లు శ్రమించిన వీరుడు అని.యువత దేశ రాజకీయాల్లో భాగస్వాములు కావాలని 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన వ ం ఎ ా ో న ్న త నాయకుడని,పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలకు అధికారాలను వికేంద్రీకరించి, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని గుర్తుచేశారు.దేశ ఐక్యత, మతసామరస్యం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరవీరుడు రాజీవ్ గాంధీ అని,ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా కట్టుబడి పనిచేయాలని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పిలుపునిచ్చారు.

# గర్దాసు రాములమ్మ మృతి చాలా బాధాకరం: విక్రమ్

**తొలి అక్షరం/ రామన్నపేట ఆగస్టు 20:** అకాల మరణం చెందిన గర్ధాస్ రాములమ్మ మృతుదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియచేసినతెలంగాణా రాష్ట్ర సర్పంచుల ఫోరం జాక్ కార్యదర్శి గర్ధాస్ విక్రమ్ఈ కార్యక్రమంలోవార్డ్ సభ్యులు వరికుప్పల స్వామి, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్,ఈర్లపల్లి మల్లయ్య, మందడి శ్రీధర్ రెడ్డి, పాలసంఘము చైర్మన్ కంబాలపల్లి శ్రీశైలం, పాలసంఘము డైరెక్టర్ రాజన్నగారి అలివేలు మురళి,మాజీ ఏఎంసి డైరెక్టర్ గర్ధాస్ కరుణాకర్,మాజీ ఉపసర్పంచ్ గర్ధాస్ వెంకటేష్,మాజీ 6వ వార్డ్ సభ్యులు గర్ధాస్ వెంకటేష్,నక్క వెంకటేష్, జిట్టబోయిన వెంకటేష్,గోళ్లేపల్లి యాదయ్య,కొమ్మగోని సంజీవ,గర్ధాస్ మల్లేశం,బొల్ల నర్సింహా,పగుడాల వెంకటేష్,మల్లెబోయిన గణేష్,బొల్ల మత్స్యగిరి,నీరుడు వెంకటేష్,మాధం నాగేష్,కాటేపల్లి మహేష్,గోగికార్ రాజకుమార్, గర్ధాస్ సాయి,వెలిమినేటి నరేష్,తదితరులు పాల్గొన్నారు



# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణాన్ని రాజకీయంగా వాడుకోవడం తగదు

**- పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి.**

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 20:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరికీ పేరుపేరునా నమస్కారాలు.గత వారం పది రోజులుగా నర్సంపేట నియోజకవర్గంలో దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణాన్ని రాజకీయంగా వాడుకుంటూ, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని రాజకీయంగా బద్నాం చేసి లబ్ధి పొందాలని కొంతమంది బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారు.నిజంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకత్వానికి పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబంపై చిత్తశుద్ధితో కూడిన ప్రేమ, గౌరవం ఉంటే, ఆయన మరణించిన వెంటనే వచ్చిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ ముఖ్యమంత్రి మరియు ఇతర రాష్ట్ర నాయకులు కుటుంబాన్ని పరామర్శించిన సమయంలోనే భవిష్యత్ రాజకీయ భరోసాపై స్పష్టమైన ప్రకటన ఎందుకు చేయలేదని ప్రశ్నిస్తున్నాం. కేవలం ఒక విషాద ఘటనను రాజకీయంగా ఉపయోగించుకుని కాంగ్రెస్ పార్టీపై, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పై ఆరోపణలు చేయడం వెనుక రాజకీయ ప్రయోజనం తప్ప మరేమీ లేదని ప్రజలు అర్థం చేసుకోవాలి.పెద్ది సుదర్శన్ రెడ్డి గారికి అనారోగ్య పరిస్థితి ఏర్పడిన సమయంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్యమంత్రి తో మాట్లాడి గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయించి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. ఒక ప్రజాప్రతినిధిగా ఆయన చేయాల్సిన బాధ్యతను నిర్వర్తించారు. ఈ విషయాన్ని రాజకీయంగా వక్రీకరించి, కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు తీసుకురావాలనే ఉద్దేశంతోనే కొంతమంది బీఆర్ఎస్ నాయకులు వివాదాలకు తెరలేపుతున్నారని విమర్శిస్తున్నాం.అంతేకాకుండా, పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్ర విషయంలో కూడా రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరించారని ప్రజల్లో చర్చ జరుగుతోంది. నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు, నాయకులు మరియు అభిమానులు స్వేచ్ఛగా వచ్చి చివరి చూపు చూసి నివాళులు అర్పించే అవకాశం ఉండేలా చూడాల్సిన సమయంలో, ఒక నిర్దిష్ట రాజకీయ కార్యక్రమంలా వ్యవహరించడం సరికాదని అన్నారు.ఆయన అంత్యక్రియలు జరిగిన రోజు అనేక ఇబ్బందులు, రాజకీయ విమర్శలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. ఇది ప్రభుత్వం చూపిన గౌరవానికి నిదర్శనం.పెద్ది



సుదర్శన్ రెడ్డి మరణం ఒక కుటుంబానికి మాత్రమే కాకుండా నియోజకవర్గ ప్రజలకు కూడా విషాదకరమైన ఘటన. ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా కుటుంబానికి అండగా నిలవాల్సింది పోయి, ఆయన మరణాన్ని రాజకీయంగా ఉపయోగించుకుని ఇతర నాయకులను బద్నాం చేయడం బాధాకరం.నర్సంపేట నియోజకవర్గ రాజకీయ చరిత్రలో ఇప్పటివరకు స్థానిక నాయకుల దిష్టిబొమ్మలు దహనం చేసే స్థాయికి రాజకీయాలను తీసుకెళ్లిన సందర్భాలు చాలా అరుదు.కానీ ప్రస్తుతం కొంతమంది బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న రాజకీయ ప్రేరేపిత కార్యక్రమాలు నియోజకవర్గ రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయని పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు.ప్రజలు వాస్తవాలను గమనించాలని, ఒక విషాదకరమైన మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నాలను తిప్పికొట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెండ్యాల హరిప్రసాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కీ అశోక్, నెక్కొండ సొసైటీ చైర్మన్, సూరిపల్లి సొసైటీ చైర్మన్ మాదాటి శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ , జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు భాను ప్రకాష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి శివ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రమేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతి నిధులు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ,మహి ళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా నెక్కొండ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ జన్మదిన వేడుకలు

**- టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లౌడియా తిరుమల్ చౌహాన్**

**- నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ జన్మదిన వేడుకలు నెక్కొండ పట్టణంలోని స్థానిక విశ్రాంతి భవనం ముందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హాజరైన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడియా తిరుమల్ చౌహాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల కోశాధికారి కొల్లి సుబ్బారెడ్డి, సూరిపల్లి పిఎసిఎస్ చైర్మన్ మాదాటి శ్రీనివాస్ ఇతరకాంగ్రెస్ నాయకులు కలిసి. అందరివాడు సౌమ్యుడు అయిన నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ని శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీష- రాము, ఉపసర్పంచ్ సింగం శ్రావణి, రామాలయశీ, ఆంజనేయ స్వామి దేవాలయాల చైర్మన్ లు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, బెజ్జంకి వెంకటేశ్వర్లు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు భూక్య రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోలిశెట్టి భాను ప్రకాష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్లు బొమ్మెర బోయిన రమేష్, రావుల మహిపాల్ రెడ్డి,ఎండి ఖలీల్, కొత్తపల్లి రత్నం, సోమయ్య, సొసైటీ డైరెక్టర్ కదురు సాంబయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు నేతుల సారంగపాణి, దూదిమెట్ల రాజు, వార్డు సభ్యులు మెరుగు విజయ్, యాట శ్రావణి వినీత్, మౌటం మౌనిక కృష్ణంరాజు, ఎండి అమీర్, చల్లా విష్ణు, రావుల మధుకర్ రెడ్డి, దేవన బోయిన విజేందర్, కక్కెర్ల విజయ ఐలయ్య, ముద్ర బోయిన శ్రీకాంత్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు చల్లారగోతం రెడ్డి, సంఘని వెంకన్న, మెట్టు నరసింహారెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, వడ్డే సూర్యనారాయణ, కక్కెర్ల నాగయ్య, గరికపాటి కృష్ణారావు, ఈదునూరి ప్రభాకర్, కొత్తకొండ గణేష్, విద్యా సాగర్, గట్ల వరుణ్, ఇండ్ల రవి, తాళ్ల పెల్లి భాస్కర్, పొట్లపల్లి వీరస్వామి, తాళ్ల పెల్లి చెన్నకేశవులు, మూసిన సారయ్య, మూసిన శ్రీనివాస్, కొత్త కొండ గణేష్, వడ్డే సంతోష్, రావుల భాస్కర్ రెడ్డి, ఇ డంబాక ప్రకాశం, కమలాకర్, మెండే రవి, తాటిపాముల వెంకటేశ్వర్లు, గండ్రకోటి చెన్నకేశవులు, వనం ఏకాంతం,ముంజ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



# ఉదరి సదయ్య పార్థివాదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి

**● ఘటించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లౌడియా తిరుమల్ చౌహాన్**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఊదరి సదయ్య అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాన్ని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భక్కి అశోక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మరెడ్డి రవీందర్ రెడ్డి, గుండ్రపల్లి గ్రామ సర్పంచ్ బోల్ల యాదలక్ష్మి శివకుమార్ ఉపసర్పంచ్ పటాన్ కాసిం, కాడబోయిన రాజ్ కుమార్, బోళ్ళ చంద్రమౌళి ఎల్లబోయిన కుమారస్వామి, బోల్ల రంజిత్ ఎల్లబోయిన కొమురయ్య తదితరులు పార్థివదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నెక్కొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**- టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.**

**- నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్.**

**- నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లౌడియ తిరుమల్ చౌహాన్.**

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ సెంటర్ లో అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధానమంత్రి,భారత రత్న శ్రీ రాజీవ్ గాంధీ ఆధునిక భారత నిర్మాణానికి బలమైన పునాది వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడని 1984లో భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయనదేశాన్ని 21వ, శతాబ్దం వైపు నడిపించాలనే లక్ష్యంతో సాంకేతికత,కంప్యూటర్ రంగం, టెలికమ్యూనికేషన్స్,విద్యా రంగాల్లో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. యువతకు రాజకీయాల్లో, దేశ నిర్మాణంలో ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేశారు.భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అయన ఆలోచనతో యువత సాధికారతకు ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, మహిళలకు మరియు యువతకు అవకాశాల కల్పనపై దృష్టి సారించారు రాజీవ్ గాంధీ గారి సేవలు, త్యాగం మరియు ఆధునిక భారతదేశం కోసం ఆయన కలలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం దేశ ప్రగతి కోసం యువత శక్తిని వినియోగించి, సాంకేతికతను ప్రజల అభివృద్ధికి ఉపయోగించాలనే రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళులు అన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నెక్కొండ మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి సోసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి రమేష్ ఖలీల్ ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు, మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ రిటర్డ్ కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ మహ్మద్ ఆఫ్జాల్ మహ్మద్ అమీర్ వివిధ గ్రామాల సర్పంచ్ లు భూక్యా రమేష్ జనార్దన్ గుంటుపల్లి ప్రభాకర్, రావు గంధం సుధాకర్,డప్పు చంద్రు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవితకు పునాది వేసిన మహానీయుడు రాజీవ్ గాంధీ



**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 20:** దేశ భవితకు పునాది వేసిన మహానీయుడు దివంగత నేత మాజీ ప్రధాని,భారతరత్న రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల,పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో భారతదేశానికి కంప్యూటర్లను పరిచయం చేశారని, ఆయన స్ఫూర్తితో మొదలైన కంప్యూటర్ స్థాపి రంగంలో భారతదేశాన్ని ప్రపంచస్థాయి గుర్తింపు వచ్చిందన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే యువతకు ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఓటు హక్కు 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి భారతదేశ ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వాములు చేశారన్నారు.నేటి యువత రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతకు సమగ్రతకు పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బొమ్మనబోయిన వెంకన్న యాదవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,మడిపల్లి మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అచ్చిరెడ్డి,నాయకులు కర్ర అశోక్ రెడ్డి, ముద్దం మహబూబ్ రెడ్డి,నల్లపు రాజు, భూసాని రాము,ఎడ్ల వెంకటరెడ్డి,మాచర్ల అరవింద్,సోమారపు ఐలయ్య, అజ్మీర రమేష్ నాయక్, ఎనగందుల శ్రీనివాస్, బొలగాని శ్రీనివాస్,అల్లం జంపా మహంకాళి అశోక్, మస్తాన్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ సర్పంచ్ హరిప్రసాద్ జన్మదిన వేడుకలు నిర్వహించిన డాక్టర్ కుడికాల కుమారస్వామి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 20:** వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా వారితో కేక్ కట్ చేయించి శాలువా తో సన్మానం చేసిన నెక్కొండ ప్రముఖ ఆదర్శ వైద్యులు డాక్టర్ కుడికాల కుమారస్వామి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గరికపాటి కృష్ణ రావు రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి చల్లా కిషన్ రెడ్డి ఇండ్ల రవీందర్ (డిష్ రవి )తదితరులు పాల్గొన్నారు.

# రూప్ల తండాలో ఘనంగా తీజ్ పండుగ

## సంప్రదాయబద్ధంగా పూజలు.. ఉత్సాహంగా గిరిజనుల నృత్యాలు



**తొలి అక్షరం/నర్సింహులపేట, ఆగస్టు 20:** నర్సింహులపేట మండలంలోని రూప్ల తండాలో గిరిజనులు తీజ్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు గోధుమలను బుట్టల్లో నానబెట్టి, ప్రతిరోజూ సాయంత్రం బుట్టల వద్ద సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. అనంతరం సేవాలాల్ మహారాజ్, జగదాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తొమ్మిదో రోజు పండుగ ముగింపు సందర్భంగా మొలకల్లో కొన్నింటిని గిరిజన పెద్దల తలపాగాల్లో పెట్టగా, మిగిలిన మొలకలను సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం తీజ్ బుట్టలను తీసుకొచ్చిన యువతుల కాళ్లను వారి సోదరులు కడిగి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ వేడుకల్లో గుగులోతు గన్యా నాయక్, గుగులోతు బాలు నాయక్, గుగులోతు కిషన్ నాయక్, రవి నాయక్, శ్రీను నాయక్, గుగులోతు కవిత, నిలమ్మ, హామీ, షెముకు, బుల్లి, చిలకమ్మ, రజిత, దివ్య, అంజలి, మాలోతు శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాణకర్త, యువతకు ఆదర్శమూర్తి రాజీవ్ గాంధీ

## - కొడకండ్ల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ధారవత్ సురేష్ నాయక్



**తొలి అక్షరం/కొడకండ్ల ఆగస్ట్ 20:** రానున్న భవిష్యత్ తరాలకు సువర్ణ బాటలు వేస్తూ, భారత దేశ దశ దిశలను మార్చిన మహనీయుడు, మాజీ ప్రధాని భారతరత్న దివంగత రాజీవ్ గాంధీ అని కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ సురేష్ కుమార్ నాయక్ కొనియాడారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సురేష్ నాయక్ మాట్లాడుతూ... నేటి ఆధునిక సాంకేతిక విప్లవానికి, సమాచార విప్లవానికి మూలపురుషుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా నిలబెట్టడానికి, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి ఆయన అహర్నిశలు కృషి చేశారన్నారు. రాజీవ్ గాంధీ అమరులైన తీరు కేవలం కాంగ్రెస్ పార్టీకే కాకుండా, దేశానికి మరియు ప్రపంచానికే తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త, యువత పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కీసర సునీల్ రెడ్డి, పసునూరి మధుసూదన్, సుగుణమ్మ, అనిత, యుగేందర్ రెడ్డి, సుజాత, మమత, సతీష్, నాగరాజు, శ్రీకాంత్, జంపాల శ్రీనివాస్, దామోదర్ యాదవ్, నరేష్ నాయక్, వీరియా నాయక్, ఉప్పలయ్య తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాత్సల్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో పాలిటెక్నిక్ విద్యార్థులకు ఘన స్వాగతం

## లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలి: చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్

## సాంకేతిక విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలి: కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్





**తొలి అక్షరం/వలిగొండ, ఆగష్టు 20:** అనంతరం వాత్సల్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో నూతనంగా ప్రవేశం పొందిన పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ప్రారంభంలో వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి అనంత రాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన విద్యారంగానికి చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ, పాలిటెక్నిక్ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని అన్నారు. విద్యార్థులు మొదటి రోజు నుంచే తమ భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించేందుకు క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతిక విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకోవాలని చెప్పారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి, దానిని సానుకూల దిశలో ఉపయోగించుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, నూతన విద్యార్థులందరికీ వాత్సల్య విద్యా కుటుంబం తరఫున హృదయపూర్వక స్వాగతం పలికారు. పాలిటెక్నిక్ విద్య విద్యార్థులకు ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు బలమైన పునాది వేస్తుందని తెలిపారు. విద్యార్థులు కళాశాలలో అందుబాటులో ఉన్న ప్రయోగశాలలు, వర్క్‌షాప్‌లు, సాంకేతిక సదుపాయాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. "మీరు చదివే కోర్సు కేవలం సర్టిఫికెట్ కోసం కాదు.. మీ భవిష్యత్తుకు బలమైన పునాది కోసం" అనే విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు మరియు అధ్యాపకుల సూచనలను పాటిస్తూ మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని దిశానిర్దేశం చేశారు. సాంకేతిక నైపుణ్యాలతో పాటు మానవీయ విలువలు, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. **అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు** స్వాగత వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ఇతర వినోద కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నూతన విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం అధ్యాపకులు విద్యార్థులకు కళాశాలలోని విద్యా విధానం, తరగతుల నిర్వహణ, ల్యాబ్‌లు, పరీక్షలు, క్రమశిక్షణ, విద్యార్థుల అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా వాత్సల్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకుని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


# నవభారత నిర్మాణకర్త, యువతకు ఆదర్శమూర్తి రాజీవ్ గాంధీ

## - కొడకండ్ల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ధారవత్ సురేష్ నాయక్





**తొలి అక్షరం/కొడకండ్ల ఆగస్ట్ 20:** రానున్న భవిష్యత్ తరాలకు సువర్ణ బాటలు వేస్తూ, భారత దేశ దశ దిశలను మార్చిన మహనీయుడు, మాజీ ప్రధాని భారతరత్న దివంగత రాజీవ్ గాంధీ అని కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ సురేష్ కుమార్ నాయక్ కొనియాడారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సురేష్ నాయక్ మాట్లాడుతూ... నేటి ఆధునిక సాంకేతిక విప్లవానికి , సమాచార విప్లవానికి మూలపురుషుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా నిలబెట్టడానికి, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి ఆయన అహర్నిశలు కృషి చేశారన్నారు. రాజీవ్ గాంధీ అమరులైన తీరు కేవలం కాంగ్రెస్ పార్టీకే కాకుండా, దేశానికి మరియు ప్రపంచానికే తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త, యువత పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కీసర సునీల్ రెడ్డి, పసునూరి మధుసూదన్, సుగుణమ్మ, అనిత, యుగేందర్ రెడ్డి, సుజాత, మమత, సతీష్, నాగరాజు, శ్రీకాంత్, జంపాల శ్రీనివాస్, దామోదర్ యాదవ్, నరేష్ నాయక్, వీరియా నాయక్, ఉప్పలయ్య తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# గిరాయిగుట్ట తండాకు 24 గంటల విద్యుత్ సదుపాయం

## వర్షం పడితే అంధకారమే..

## ఇక తీరనున్న కరెంట్ కష్టాలు

## సర్పంచ్ చొరవతో గిరాయిగుట్ట తండాకు కరెంట్ సమస్యకు పరిష్కారం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు20:** వర్షం పడితే విద్యుత్ అంతరాయంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరాయిగుట్ట తండా గ్రామపంచాయతీ ప్రజలకు ఊరట లభించింది. తండాలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా సర్పంచ్ కృష్ణవేణి హరినాయక్ చర్యలు చేపట్టారు. వార్డు సభ్యుడు రాజు చొరవతో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సహకారం కోరుతూ రాజేంద్రనగర్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీరామ్‌మోహన్‌ను కలిసి సమస్యను వివరించారు. విషయంపై సానుకూలంగా స్పందించిన అధికారి గిరాయిగుట్ట తండాకు 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామ పాలకవర్గం హర్షం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో వార్డు సభ్యులు మౌనిక రమేష్, సరిత కిషన్, సీనియర్ నాయకుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యురాలిగా పంజా కల్పన



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 20:** జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీల నివారణకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో తొర్రూరు పట్టణానికి చెందిన పంజా కల్పన కు సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పంజా కల్పన మాట్లాడుతూ ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన తలపై నమకంతో ఈ కీలకమైన కమిటీలో సభ్యురాలిగా అవకాశం కల్పించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యురాలిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎస్సీ,ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు, అట్రాసిటీ బాధితులకు సకాలంలో న్యాయం అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్,కమిటీ చైర్‌పర్సన్ స్నేహ శబరిష్ ఆధ్వర్యంలో ఈ కమిటీ పనిచేస్తుందని, ఎస్సీ,ఎస్టీ (అట్రాసిటీల నివారణ) చట్టం అమలు, బాధితులకు న్యాయం, పరిహారం,పునరావాసం తదితర అంశాలపై కమిటీ సమీక్షించి, బాధితులకు అండగా నిలుస్తుందని,తనకు లభించిన ఈ అవకాశాన్ని సామాజిక బాధ్యతగా భావించి అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని కల్పన స్పష్టం చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తారా?

## GO 97ను వెంటనే రద్దు చేయాలి

## పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

## విద్యార్థుల ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలను ప్రభుత్వం విరమించుకోవాలి: మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు20:** పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన GO 97ను వెంటనే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యపై ఆధారపడుతున్న వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసేలా ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా అన్ని వర్గాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యను అభ్యసిస్తున్నారని, డిప్లమా పూర్తి చేసిన వారికి సాంకేతిక రంగంలో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. అలాంటి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, దానికి విరుద్ధంగా GO 97 తీసుకురావడం విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేయడమేనని అన్నారు. రాష్ట్ర సాంకేతిక విద్యా పరిధిలో కొనసాగుతున్న పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను యూనివర్సిటీల పరిధిలోకి మార్చే ప్రయత్నాలు చేయడం ద్వారా పాలిటెక్నిక్ కోర్సులను క్రమంగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జాప్యం, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కొరత వంటి సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించకుండా పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థనే దెబ్బతీసే నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పాలిటెక్నిక్ విద్యను యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన ఆలోచనా విధానాన్ని మార్చుకొని GO 97ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే, విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అవసరమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అంజయ్య యాదవ్ హెచ్చరించారు.

# జీవో 97ను రద్దు చేయాలి: వద్ల శ్రీకాంత్

### విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు







**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు20:** షాద్‌నగర్‌లో పాలిటెక్నిక్ కళాశాలలను సివిల్ యూనివర్సిటీల్లో విలీనం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శక్తి పాలసీని వెనక్కి తీసుకోవడంతో పాటు జీవో నంబర్ 97ను రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు షాద్‌నగర్ ఎంఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేకమైన సాంకేతిక శిక్షణ, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన కోర్సులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటీకరణ లేదా పీపీపీ విధానంలోకి తీసుకెళ్లకుండా, సాంకేతిక విద్యా మండలిని బలోపేతం చేయాలని కోరారు. కళాశాలల్లో అధ్యాపకుల నియామకంతో పాటు ప్రయోగశాలలు, భవనాలు, వసతిగృహాలు, పరికరాలు, ఇతర మౌలిక వసతులను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తున్న వారిపై పోలీసుల జోక్యం సరికాదని పేర్కొంటూ, విద్యార్థుల గొంతు నొక్కిన సీఐ రఘునాథ్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అదిల్, చరణ్, రాంచరణ్, శివ, భాను, వంశీ, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ హత్యకు నిరసనగా షాద్‌నగర్‌లో భారీ క్యాండిల్ ర్యాలీ

- ఉపాధ్యాయులపై దాడులను అరికట్టాలి: తెరాస్మా
- విద్యార్థుల్లో విలువలు, బాధ్యత పెంచాలి: ఉపాధ్యాయుల పిలుపు








**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు20:** నల్గొండ జిల్లా మల్లేపల్లిలో ప్రిన్సిపాల్‌పై జరిగిన దారుణ హత్యను నిరసిస్తూ తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (TRSMA) ఆధ్వర్యంలో గురువారం షాద్‌నగర్ పట్టణంలో భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. వేల్వేషన్ ప్రాంతం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు శాంతియుతంగా ర్యాలీ సాగింది. మృతిచెందిన ప్రిన్సిపాల్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు కొవ్వొత్తులు చేతబూని నిరసన తెలిపారు. షాద్‌నగర్ పట్టణంలోని 53 ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఉపాధ్యాయులకు భద్రత కల్పించడంతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, మానవత్వం, బాధ్యతాయుత ప్రవర్తన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టాగూర్ స్కూల్ అధినేత ఎన్.కే. రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు విచక్షణ కోల్పోయి ఉపాధ్యాయులపై దాడులకు పాల్పడటం అత్యంత బాధాకరమన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సోషల్ మీడియా ప్రభావం నేపథ్యంలో పిల్లలపై తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని, చదువుతో పాటు మంచి విలువలు, బాధ్యతాయుత ప్రవర్తన నేర్పించాలని కోరారు. TRSMA రాష్ట్ర ఉపాధ్యక్షులు డీవీఎన్ స్వామి మాట్లాడుతూ మల్లేపల్లిలో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయులు గౌరవంగా, భద్రతతో విధులు నిర్వహించే వాతావరణం కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. TRSMA షాద్‌నగర్ టౌన్ అధ్యక్షుడు కె. వంశీకృష్ణ మాట్లాడుతూ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సోషల్ మీడియా, చెడు వ్యసనాలు, మాదకద్రవ్యాల ప్రభావం నుంచి విద్యార్థులను దూరంగా ఉంచేందుకు అవగాహన, కౌన్సెలింగ్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయులను గౌరవించడం ప్రతి విద్యార్థి నేర్చుకోవాల్సిన ముఖ్యమైన విలువ అని పేర్కొన్నారు.


# సిరుల తల్లి మహాలక్ష్మి మంత్రముగ్ధ చరిత్ర

### - క్షీరసాగర మథనం నుంచి నేటి పూజల వరకు సమగ్ర కథనం!



సకల జీవరాశులకు సంతోషాన్ని, సకల భోగాలను ప్రసాదించే శ్రీమహావిష్ణువు ధర్మపత్ని, అమృతమూర్తి మహాలక్ష్మి. ఆమె కటాక్షం ఉంటే దరిద్రుడు కూడా ధనవంతుడవుతాడు, దేవుళ్లకు కూడా రాజ్యవైభవం లభిస్తుంది. అసలు లక్ష్మీదేవి ఎక్కడ జన్మించింది? ఆమెను మొదటిసారి పూజించిందెవరు? ఆమెను ఎందుకు కొలవాలి? ఆమె ఇచ్చే సంపద వెనుకున్న అసలు పరమార్థం ఏమిటో తెలిపే ప్రత్యేక కథనం! **క్షీరసాగర మథనం - లక్ష్మీదేవి దివ్య ఆవిర్భావం!** పూర్వం దుర్వాస మహర్షి శాపం వల్ల దేవేంద్రుడు తన సమస్త ఐశ్వర్యాలను, స్వర్గ రాజ్యాన్ని కోల్పోతాడు. కోల్పోయిన వైభవాన్ని తిరిగి పొందడానికి దేవతలు, అసురులు కలిసి మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే సర్పాన్ని తాడుగా చేసి క్షీరసాగరాన్ని (పాలకడలిని) మథించారు. ఆ సముద్ర మథనం నుంచి ఎన్నో దివ్య వస్తువులతో పాటు ఆశ్వయుజ పౌర్ణమి (లేదా శ్రావణ పౌర్ణమి) పవిత్ర దినాన సాక్షాత్తు లక్ష్మీదేవి ఉద్భవించింది. ఆమె దివ్య తేజస్సుకు సృష్టి మొత్తం పులకించిపోయింది. **దేవేంద్రుడి తొలి అర్చన - లక్ష్మీపూజకు శ్రీకారం!** సముద్రం నుంచి వెలువడిన అమ్మవారు సాక్షాత్తు శ్రీమహావిష్ణువును వరించి ఆయన వక్షస్థలంలో స్థిరనివాసం ఏర్పరచుకుంది. ఆ సమయంలో బ్రహ్మదేవుని ఆజ్ఞ ప్రకారం, రాజ్యాన్ని కోల్పోయి దరిద్రంలో ఉన్న స్వర్గాధిపతి దేవేంద్రుడు లక్ష్మీదేవిని స్తోత్రాలతో, దివ్య సుగంధ పుష్పాలతో మహావైభవంగా మొట్టమొదటిసారిగా పూజించాడు. ఇంద్రుడి భక్తికి ప్రసన్నురాలైన లక్ష్మీదేవి, అతనికి పూర్వ వైభవాన్ని, ఐశ్వర్యాన్ని, స్వర్గ లక్ష్మిని తిరిగి ప్రసాదించింది. అలా ఇంద్రుడు చేసిన పూజతోనే భూలోకంలోనూ లక్ష్మీదేవిని పూజించే సంప్రదాయం మొదలైంది. **మనం లక్ష్మీదేవిని ఎందుకు పూజించాలి?** చాలామంది లక్ష్మీ పూజ అంటే కేవలం 'డబ్బు' కోసమే అనుకుంటారు. కానీ లక్ష్మీదేవి ప్రసాదించేది కేవలం కాగితపు నోట్లు కాదు; జీవితానికి అవసరమైన 'అష్టైశ్వర్యాలు'. **అజ్ఞాన దరిద్రం తొలగడానికి:** మనిషికి ధనం ఒక్కటే ఉంటే సరిపోదు, దానిని అనుభవించే ఆయురారోగ్యాలు, బుద్ధి, సంతాన సౌభాగ్యం ఉండాలి. లక్ష్మీదేవి మన మనస్సులోని అజ్ఞానమనే దరిద్రాన్ని తోసివేసి జ్ఞాన కాంతిని నింపుతుంది. **స్థిరమైన శాంతి కోసం:** అధర్మ మార్గంలో వచ్చే సంపద నిలవదు. ధర్మబద్ధంగా సంపాదించిన ధనం మన ఇంట్లో నిలవాలన్నా, కుటుంబంలో ప్రశాంతత విలసిల్లాలన్నా ఆ తల్లి అనుగ్రహం కావాలి. **కష్టాలు, అప్పుల బాధల విముక్తికి:** వ్యాపారాభివృద్ధి, దరిద్ర నాశనం, అప్పుల బాధల నుంచి ఉపశమనం పొందడానికి ప్రతి ఇంట్లో లక్ష్మీదేవి పూజ అత్యంత ఆవశ్యకం. **దేనికి పూజ చేయాలి? - అమ్మవారి దివ్య ఆంతర్యం!** లక్ష్మీదేవి కేవలం గుడిలోని విగ్రహంలో మాత్రమే లేదు. మన ఇంట్లో నిత్యం వెలిగే 'దీపకాంతి' లక్ష్మి, పండిన 'ధాన్యరాశి' లక్ష్మి, పాడి పంటలను ఇచ్చే 'గోమాత' లక్ష్మి, స్వేదంతో కష్టపడే 'శ్రమ' లక్ష్మి. ఎక్కడైతే పరిశుభ్రత, సత్యం, ధర్మం, స్త్రీల పట్ల గౌరవం ఉంటాయో అక్కడ మహాలక్ష్మి నివాసముంటుంది. అందుకే లక్ష్మీ పూజ చేయడం అంటే మన ఇంట్లోని ధర్మాన్ని, ప్రకృతిని, సంస్కృతిని పూజించడమే. ఈ పరమార్థాన్ని తెలుసుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిస్తే ఆ ఇల్లు నిత్య కళ్యాణం పచ్చతోరణంగా వర్ధిల్లుతుంది!

ప్రత్యేక ప్రతినిధి / వార్తా విశ్లేషణ:తాడూరి సంపత్



# స్మశాన వాటికలో నీటి సమస్యకు పరిష్కారం

### - రెండో వార్డులో నీటి సమస్యపై కౌన్సిలర్ బచ్చలి నరేష్ చర్యలు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు20:** షాద్‌నగర్ మున్సిపాలిటీ రెండో వార్డు స్టేడియం సమీపంలోని స్మశాన వాటికలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి రెండో వార్డు కౌన్సిలర్ బచ్చలి నరేష్ చర్యలు చేపట్టారు. స్మశాన వాటికలో నీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ఆయన గురువారం బోర్ పాయింట్‌ను చూపించారు. త్వరలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండో వార్డు పరిధిలో ప్రజలకు ఏ సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని కౌన్సిలర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బచ్చలి రమేష్, కొండే యాదయ్య, రవికుమార్, బైరమోని రవి తదితరులు పాల్గొన్నారు.

# పోమాల్‌పల్లిలో హైమాస్ట్ లైట్ ప్రారంభం

- గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి సహకారం



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 20:** కేశంపేట మండలంలోని పోమాల్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను గురువారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ స్వప్న భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా హైమాస్ట్ లైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాత్రివేళల్లో వెలుతురు సమస్యను పరిష్కరించేందుకు హైమాస్ట్ లైట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లింగందాన సర్పంచ్ నాగిల్ల వెంకటేష్, భైర్కాన్‌పల్లి సర్పంచ్ తనయుడు శివయాదవ్, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పివి ప్రభాకర్ రావు 72వ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు20:** మాజీ ప్రధానమంత్రి, భారతరత్న దివంగత పివి నరసింహారావు తనయుడు పివి ప్రభాకర్ రావు 72వ జన్మదిన వేడుకలు ఘనంగా, చిరస్మరణీయంగా జరిగాయి. హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్ 3లోని ఆయన నివాసంలో గురువారం ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. వేడుకలు వేద పండితుల మంత్రోచ్చారణలు, సంప్రదాయ పూజా కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు వేదాశీర్వాదం అందిస్తూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, ప్రశాంతత, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. **ఆత్మీయ కలయిక..చిన్ననాటి స్మృతులు:** అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులు, చిన్ననాటి స్నేహితులు, సహాధ్యాయులు, శ్రేయోభిలాషుల సమక్షంలో వేడుకలు వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన చిన్ననాటి మిత్రులు పాఠశాల రోజునాటి అనుభవాలను పంచుకున్నారు. దేశానికి ప్రధానిగా చేసిన దిగ్గజ నాయకుడి కుమారుడైనప్పటికీ..ప్రభాకర్ రావు పాటించే నిరాడంబరత,వినయం,మంచితనం,ఉన్నత విలువలని కొనియాడారు. ఆయన సోదరీమణులు, ఇతర బంధువులు మాట్లాడుతూ...కుటుంబం పట్ల ఆయన చూపే ఆప్యాయత, అనురాగాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టివైజెఎఫ్) అధ్యక్షుడు,ది సౌత్ ఇండియా టైమ్స్ బ్యూరో చీఫ్ డాక్టర్ జితేందర్ రావు తనుగుల, టివైజెఎఫ్ సభ్యులు పాల్గొని పివి ప్రభాకర్ రావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా, చక్కటి ఏర్పాట్లతో నిర్వహించిన తన కజిన్ బ్రదర్ పివి శరత్‌తో పాటు సహకరించిన సిబ్బంది, సమన్వయకర్తలను ప్రభాకర్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఆయన మేనల్లుళ్లు, బంధువులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు పూలగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ బాటలు: శంకర్

### రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా.. భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 20:** భారతదేశాన్ని సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకే దక్కుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఫరూక్‌నగర్ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో సాంకేతిక రంగానికి ప్రాధాన్యత ఇచ్చి దేశానికి నూతన దిశను చూపించారని అన్నారు. కంప్యూటర్లు, టెలికాం రంగాల అభివృద్ధితో నేడు సాంకేతికత ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైందన్నారు. యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆసుపత్రిలో రోగులను పరామర్శించి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

